# గౌరమ్మ

వల్లూరుపల్లి లక్ష్మి



వరండాలో కూర్చుని హోమ్‌వర్క్ చేసుకుంటోంది రాణి. లెక్కలు తేలిగ్గా వస్తోంటే సరదాగా చేసేస్తోంది. ఆరోజు ఆదివారం.

రాణి తండ్రి శ్రీపతి టి.వి. చూస్తున్నాడు. తల్లి వినోదిని వంటగదిలో పనిలో వుంది. పనమ్మాయి మానివేసి మూడురోజులవుతోంది. అంత పని ఒక్కత్తే చేసుకోవాలంటే విసుగు పుడుతోంది. చికాగ్గా వుంది.

'ఏదైనా సాయం చేయొచ్చు కదా !' అంది భర్తతో.

'వస్తున్నానుండు ! ఈ వార్త లవనీ' అన్నాడు శ్రీపతి. ఓ పదినిముషాలయ్యాక 'సరే ! ఏవీ ! ఆ కూర లిటివ్వ కోసిస్తాను' అంటూ వంటింట్లోకి వచ్చాడు.

# ఒక జీవన సంకేతం కోసం

నాతో ఏ పనీ లేనప్పుడు కూడా
నువ్వు నా దగ్గరకు వచ్చావా ఎప్పుడైనా?
పని - కాలము, కాలము - దూరము,
కాలము, పని, మనిషి, జీవితం
యివన్నీ సాపేక్షమై, అపేక్షమై, నిరపేక్షంగా మిగిలి
చివరికి.... వర్తమానమంతా చిక్కుపడ్డ దారపు ఉండ
కళ్ళు, కాళ్ళు, చేతులు... చివరికి హృదయం
చిక్కుపడి చిక్కుపడి....
ఎరకోసం చేప, చేపకోసం ఎర.... ఒకటే వేట
తప్పున ఫిలమెంట్ రాలిన పారదర్శక చీకట్లో
దేనికోసమో, ఎవరికోసమో వెదుకులాట
సిగ్నల్ కోసం ఆంటెనాను అక్షదిశలోకి తిప్పండి
అసలు నీ మనసును
నేనడిగానని నా కిచ్చావా
నాకు నీ మనసు కావాలని తెలుసుకుని యిచ్చావా
యివ్వడం, తీసుకోవడంలో తేడాలొచ్చినపుడు
అంతా రత్యానంతర అనుభవ పునశ్చరణ
చూపులు కటక నాభ్యంతరం వద్ద
కేంద్రీకృతమై నిప్పును పుట్టిస్తూంటాయి

బావిలోకి మునిగిపోతున్న బండరాయిలా
మునగదీసుక్కూర్చున్నప్పటి తలలో
మానవ సందోహమంతా ఒక సంత
బయ్యర్స్ మార్కెట్, సెల్లర్స్ మార్కెట్
నువ్వు నాకేమిస్తావు, నేను నీకేమివ్వాలి
జీవితమంటే ఇవ్వడం, తీసుకోవడమేనా ?
డబ్బివ్వు, సుఖాన్నివ్వు, ఆనందాన్నివ్వు,
నీ అందాన్నివ్వు, నీ శరీరాన్నివ్వు, నీ ఆత్మనివ్వు
యిచ్చీ యిచ్చీ యిక ఏం మిగిలింది యివ్వడానికి
ఒక ఎండిపోయిన కన్నీటి మరక తప్పితే
శుష్క స్తనప్రాయ శిశిర సౌందర్యం తప్పితే
ఎక్కడినుండో ఒక జీవ సంకేతం అందితే తప్ప
'వైబ్రేషన్ మోడ్'లో ఉన్న వ్యవస్థ
ప్రచలించేట్టు లేదు.
ఒక శక్తివంతమైన సిగ్నల్ కోసం ఎదురుచూపు.,

**- రామా చంద్రమౌళి**

అప్పుడే 'అమ్మగారున్నారా? పాపగారూ !' అంటూ వచ్చింది రెండిళ్ళ కవతల మూర్తిగారింట్లో పనిచేసే గౌరమ్మ.

"వెనక్కి వెళ్ళు" అంది రాణి తలెత్తకుండానే.

'అమ్మగారూ !' అన్న పిలుపు విని "ఎవరూ ?" అంటూ వంటింటి గుమ్మం లోకి వచ్చింది వినోదిని.

'పనిచేయమన్నారుగా ! అమ్మా !' అంది గౌరమ్మ అన్ని వివరాలూ క్రితం రోజే మాట్లాడుకున్నారు. గౌరమ్మను చూచి 'అమ్మయ్య!' అని తేలిగ్గా వూపిరి పీల్చుకుందామె.

'చూడు ! గౌరీ ! నీవు ప్రొద్దున్నే రావాలి పనిలోకి. తెలుసుగా తొమ్మిది దాటితే ఎక్కడివాళ్ళం అక్కడ వుద్యోగాలకీ, చదువులకీ వెళ్ళిపోవాలి' అంది వినోదిని.

"మా యిల్లు యిక్కడికి చాలా దూరం అమ్మగారూ ? ఇక్కడ మూడిళ్ళలో పని చేస్తున్నాను నేను మీ యింటితో కలిపి ముందు మీ యింటికే వస్తాను" అంది గౌరమ్మ.

గౌరమ్మ చామనచాయగా వుంటుంది. వయసు పాతికేళ్ళు వుంటాయేమో ! ముఖం కళగా వుంటుంది. నున్నగా తలదువ్వి,గట్టిగా బిగించి జడవేసి జడలో ఏదో ఒకపువ్వు అందంగా తురుముకుంటుంది... పనిలో చేరిపోయింది గౌరమ్మ.

గౌరమ్మ మొగుడు సోముడు రిక్షా త్రొక్కుతాడు. ఆమె ప్రొద్దున్నే మొగుడి కోసం అన్నం, కూరా వండిపెట్టి తాను తయారై పనిలోకి వచ్చేస్తుంది. తాను పనిచేసే యిళ్ళల్లోనే కాఫీ, టిఫిన్, మధ్యాహ్న భోజనం కానిచ్చి కాస్సేపు శ్రీపతి గారి వరండాలోనే నడుం వాలుస్తుంది. మళ్ళీ మూడిళ్ళలో సాయంత్రం పనిపూర్తి చేసి యింటికి వెళ్ళిపోతుంది. ఇదీ ఆమె దినచర్య.

గౌరమ్మ పెళ్ళయి ఐదేళ్ళు అవుతోంది. ఇంకా పిల్లల్లేరు. ఆమె వినోదిని దగ్గర పనిలో చేరి రెండు నెలలపైగా అవుతోంది.

గౌరి పని శుభ్రంగా చేస్తుంది. ఆమె పనిలోకి వచ్చాక వినోదినికి బాగా వెసులుబాటుగా వుంటోంది.

వీలయినప్పుడల్లా గౌరమ్మని తన రిక్షా బండి మీద తీసుకువచ్చి దింపి వెడతాడు సోముడు. గౌరమ్మ రాగానే రాణి నవ్వుతూ అంటుంది. 'రథం మీద వచ్చింది గౌరి' అని పాట ఎత్తుకొంటుంది. 'చకచక చక చక రథమును తెమ్మనరబ్బా !' అంటూ.

'పోండి ! పాపగారు !' అంటూ సిగ్గుపడుతుంది గౌరి.

సోముడు కొబ్బరికాయల వ్యాపారం చేస్తూ వుంటాడు. నివాసం ప్రక్క పేటలో. అందుకని వీలయినప్పుడల్లా భార్యని రిక్షామీద తీసుకు వస్తుంటాడు.

ఆరోజు మామూలుగానే పనిలోకి వచ్చింది గౌరమ్మ. మౌనంగా పని చేసుకుంటోంది. వంటపని హడావుడిలో వుండి గమనించలేదు గాని ఆ తర్వాత చూచింది వినోదిని, గౌరి పరధ్యానంగా వుండటం, నిరాసక్తంగా పనులు చేసుకోవటం.

తొమ్మిది గంటలవుతూనే భర్తా, కూతురూ వెళ్ళిపోయాక తానూ

టిఫిన్ తిని బాక్స్ సర్దుకుంటూ 'ఏంటి గౌరీ ! ఇవ్వాళ ఏదోలావున్నావు ! ఏమిటి సంగతి" అని అడిగింది వినోదిని.

గౌరి మాట్లాడలేదు. ఎందుకనో దాని ముఖంలో కళా, కాంతీ లేదు 'ఏమయింది! అలా వున్నావే! ఏమైనా దెబ్బలాడుకున్నారా యిద్దరూ?' అడిగింది వినోదిని.

పేలవంగా నవ్వి వూరుకుంది గౌరి. టైము అవుతుండటంతో వినోదిని గబగబా యిల్లు తాళం పెట్టుకుని స్కూలుకు వెళ్ళి పోయింది.

ఆ వారంలో ఒక రోజు గౌరమ్మ పని లోకి రాలేదు. పనికి కాస్త యిబ్బంది అయింది వినోదినికి.

మర్నాడు వచ్చింది పనిలోకి గౌరమ్మ. 'జ్వరం వచ్చిందమ్మా ! అందుకే రాలేదు' అన్నది.

మరోవారం తర్వాత... మౌనంగా పనిచేసుకుంటోంది గౌరమ్మ ముఖం వుబ్బి వుంది ఏడ్చినట్లుగా.

"ఏమయింది? గౌరీ ! మీ ఆయన ఏమన్నా అన్నాడా?'

ఒక క్షణం అలా నిలబడి పోయి కళ్ళ నీళ్ళు పెట్టుకుంది గౌరమ్మ. ఏడు స్తోంది కొంగు అడ్డం పెట్టుకొని. 'భార్యా భర్తలు ఏ విషయంలో నైనా గొడవ పడ్డా ఁమో? సంసారాల్లో వుండే సంగతులేగా యివన్నీ' అనుకుందామె.

కాని... గౌరమ్మ మామూలుగా లేదు ముందు పన్ను ఒకటి విరిగి ముఖం బోసిగా కనిపిస్తోంది. కళ్ళు ఎర్రగా మారాయి.

'అరె ! ఏమయ్యిందే గౌరీ ! అదేమిటి పన్ను ఎందుకు విరిగింది? ఏమయ్యింది? సోముడేమైనా అన్నాడా? ఏం జరిగిందే !'

ఆ కంఠ స్వరంలో ధ్వనించిన లాలనకు గౌరమ్మ కరిగిపోయింది. కళ్ళు నీటి చెలమ లైనాయి. ముఖం ప్రక్కకు త్రిప్పుకుని ఏడవటం మొదలెట్టింది. ఆ తర్వాత చెప్పింది.

సోముడు బాగా తాగి వచ్చి కొట్టాడట. శరీరం మీద ఒకటి రెండు చోట్ల నల్లగా కమిలి పోయింది. మూతిమీద కొట్టినందుకు పన్ను విరిగింది. కంటి క్రింద దెబ్బ తగిలి బాగా కమిలిపోయింది.

గౌరమ్మ ఏడుస్తోంది. వాళ్ళనాన్న కట్నం తాలూకు ఒక వెయ్యి రూపాయలు బాకీ పడ్డాడట. వాళ్ళదీ లేని కుటుంబం. ఇంకో చెల్లి పెళ్ళికుంది. ఆ డబ్బు కోసం గౌరిని సాధిస్తూ, హింసిస్తూ వుంటాడట సోముడు.

వినోదిని మనసు వికలమై పోయింది. కోపం వచ్చింది.

'పశువులాగా కొడుతూ వుంటే నోరు మూసుకొని ఎలా భరించావే గౌరీ!' అంది ఆవేశపడుతూ. ఆమెకి మనసులో అనిపించింది. 'ఇంత అమానుషంగా హింసించేవాడు రాక్ష సుడు' అని. 'దుర్మార్గుడు. చూట్టానికి ముంగిలా వుంటాడు వీడి వాలకం చూస్తే ఎప్పుడో దీని గొంతు పిసికి చంపేట్లున్నాడు!' అనుకుంది మనసులో.

'ఏం చెయ్యనమ్మా' అంటూ ముఖం వేలాడేసింది గౌరమ్మ.

'ఇదిగో ! రా? యింద! టిఫిన్ తిను!' అంటూ 'అలా కొడుతూంటే' నీతో కాపురం చెయ్యను!' అని చెప్పలేవా? నోరు లేదా ? అన్ని దెబ్బలు తింటూ ఎలా వూరుకున్నావ్! నీవుకూడా చేయెత్తితే వాడు ముఖం ఎక్కడ పెట్టుకుంటాడు! ఆ మాత్రం ఎదురు తిరగ లేవా?'

'అవెమ్మా ! అమ్మగారూ ! యింకే మైనా వుందా ?' అంది గౌరి భయంగా మళ్ళీ తర్వాత తనే అంది. 'మా మామ అసలు మంచోడే అమ్మగారూ ? ఈ మధ్యనే క్రొత్తగా త్రాగుడు అలవాట యింది. చేసే పని పోయింది. ఆ చికాకు అంతా నా మీద చూపుతున్నాడు.'

'అది కాదు గౌరీ ! వాడి కోపం తగ్గాక నెమ్మదిగా చెప్పి చూడు, ఇలా కొడుతూంటే నీతో ఎలా కాపురం చేస్తానని వాడినడుగు, మంచి మాటల్తో మార్చుకో, ప్రయత్నం చెయ్యాలి నీవు కూడ. ఊరికే ఏడుస్తూ కూర్చుంటే ఏం లాభం?'

'అలా మారేటోడు కాదమ్మ గారూ మామామ!'అంది గౌరి దిగులుముఖంతో

గౌరి వెళ్ళిపోయాకకూడ వినోదిని ఆలోచిస్తూనే వుంది. 'ఈ కొట్టటం అనేది ఏం వ్యసనమో? తనకంటే చిన్నది, బలహీనురాలు అయిన అర్ధాంగిని కొట్టటం అనేది చాలా అసహ్యకరమైన, అసభ్యకరమైన చర్య అని మగవాడు ఎందుకు భావించడో? ఆడది పశువా కొట్టటానికి? అది సంస్కారలేమి అని పిస్తుంది. మగవాడి ఆధిక్యత వికటంగా మారితే ఆడదాని గతి అధోగతే ! ఈ గృహహింసకు అంతం లేదా?'

భార్యను కొట్టటం కోపం నిగ్రహించు కోలేని ఒక బలహీనతా? అది తప్పని, కుసం స్కారమని ఆ మగవాళ్ళు విస్మరిస్తారా?అది అహంకారమా? ఏమో ? కొందరు విద్యాధి కులు కూడ భార్యమీద చేయి చేసుకోవడం ఆమె విన్నది, చూచింది. ఈ చర్య వలన భార్య మన సులో ఒక గౌరవస్థానాన్ని భర్త చేజేతులా




ప్రముఖ కవి, రచయిత, సాహితీ విమర్శకులు శ్రీ దాస్యం సేనాధిపతికి ఆగస్టు 4వ తేదీన న్యూఢిల్లీలో జాతీయస్థాయి విద్యాసరస్వతి పురస్కారాన్ని ప్రదానం చేస్తున్న తమిళనాడు మాజీ గవర్నర్ శ్రీ భీష్మ నారాయణ్ సింగ్, భారత మాజీ ఎన్నికల అధికారి శ్రీ జి.వి.జి. కృష్ణమూర్తిలు చిత్రంలో వున్నారు.

## జలదృశ్యం

ఆకాశానికి
చిల్లు పడ్డట్టుంది
కమ్ముకున్న మేఘాలన్నీ
కరిగిపోయినట్టుంది
ఒకటే వర్షం !
వర్షం ! వర్షం !! వర్షం !!!

కొండల్లో వర్షం
కోనల్లో వర్షం
అడవుల్లో వర్షం
పశువులు తిరిగే
మైదానాల్లో వర్షం
ఎదిగొచ్చిన
పంట పొలాల నిండా
వర్షం ! వర్షం !! వర్షం !!!
ఆకాశం
అవకాశం చూచి
కసిగా
నీటిబావులు
విసురుతున్నట్టు
వర్షం ! వర్షం !! వర్షం !!!

ఎండిపోయిన
చెరువులు కుంటలు నిండి
పల్లపు ప్రాంతాలన్నీ
ముంచెత్తిన
ముంపులో గల్లంతయి
అంతటా–
నీటి చాప పరిచినట్లు
ఏరయి పారినట్లు
చెట్టుకొకరు
పుట్టకొకరు
అంతా –
చిందరవందర !
కట్టలు తెగి
చెరువులు నదులు పొంగి
రోడ్లు – రైలు మార్గాలు
గాలికి –
'పొల్లు' కొట్టుకుపోయినట్లు,
స్థంభించిపోయిన
జనజీవనం
సామాన్యుడి బ్రతుకులు
ఎగిసిపడ్డ
మరో –
నిరాశా కిరణం !
ఎన్ని జన్మలెత్తినా
మార్పులేని
దౌర్భాగ్య
జీవన తంత్రం

– డా॥కె.ఎల్.వి. ప్రసాద్

జారవిడుచుకుంటున్నాడన్న మాట! ఆవిషయం మగవాడికి ఏ మాత్రం అర్థమైనా యిలా జరగదు.

కోపతాపాలు మరిచి మళ్ళీ గౌరమ్మా, సోముడూ నాల్గురోజుల తర్వాత కలిసిపోయారు. 'మంచిదే కదా!' అనుకుంది వినోదిని.

ఆ ఆదివారం దొడ్లో కొబ్బరికాయలు కోయటానికి వచ్చాడు సోముడు. కాయలు చెట్లమీద నుంచి దించటంలో వాడికి కాస్సేపు సాయం చేసింది గౌరి. నవ్వుకుంటూ, హాస్యాలాడుకుంటూ వాళ్ళు పని చేస్తూ వుంటే వినోదిని గమనించింది. ఇద్దరూ అన్యోన్యంగానే వున్నారు. 'చిన్న చిన్న గొడవలు ఏ సంసారంలోనైనా సహజమేనేమో?' అనుకుంది.

కాస్సేపు మొగుడికి సాయం చేసి గౌరి వేరే యింటికి పనిలోకి వెళ్ళిపోయింది. సోముడు పని ముగించుకొని డబ్బులకోసం నిలబడ్డాడు. వాడికి డబ్బులు తెచ్చిస్తూ "గౌరి మంచిది సోముడూ? ఎందుకు దాన్ని కొడతావు తప్పుకదా ?' అన్నది వినోదిని.

వాడు కాస్సేపు మౌనంగా వూరు కొని డబ్బు తీసుకుని వెళ్తూ "అప్పు డప్పుడు మా యిళ్ళల్లో ఆడోళ్ళని అలా నాలుగు తగిలిస్తూ వుండాలమ్మా ! లేకపోతే అదుపులో వుండరు. మొగుడి మాట వినరు" అన్నాడు. ఒకవిధంగా చిద్విలాసంగానూ, ధీమాగానూ, వెకిలి తనంతోను వాడామాటలన్న తీరుకు వినోదినికి కోపం వచ్చింది. 'ఒత్తిమూర్ఖుడు ఛీ! వెకిలి వెధవ ! వాడితో మాట్లాడటం అనవసరం' అనిపించిందామెకు.

మరో పదిహేను రోజుల తర్వాత మళ్ళీ ఒకరోజు గౌరి పనిలోకి రాలేదు. మర్నాడు వచ్చింది. లంఖణాలు చేసిన దానిలా వేలాడి పోతోంది. అలాగే పని చేసుకుంటూంది.

'ఏమిటి ! మళ్ళీ కొట్టాడా ? వినోదిని అడిగింది చిరాగ్గా.

కళ్ళ నీళ్ళతో అంది గౌరమ్మ ! 'తిక్కచచ్చినోడమ్మా!పూనకం వస్తుందేమో వాడి కప్పుడప్పుడు! ఈసారి నేనూ ఎదురు తిరిగాను. మా అన్నగారింటికి వెళ్ళిపోయాను. ఇలా కొడ్తూంటే నీ దగ్గరకు రానని ఖండితంగా చెప్పాను.' అంది మోకాలి దగ్గర బాగా గాయం అయి నట్లుంది. కుంటుతోంది గౌరమ్మ.

'సమ్మె చేస్తున్నావన్నమాట' అంటూ నవ్వింది వినోదిని.

'అవునమ్మా ! ఇక వాడితో పడలేను!'

'ఆ బెట్టునాలుగు రోజులుండనీ! పిలవగానే పరిగెత్తకు. నీ విలువ వాడికి తెలిసిరావాలి' అంది వినోదిని.

'అందుకా యివ్వాళ నీవు రథంలో రాలేదూ!' అంటూ నవ్వు తోంది రాణి తనకేమర్థం అయిందో మరి.

మర్నాడు స్కూల్లో – వరుసగా మూడు పీరియడ్లూ క్లాసులు జరిగాక స్టాఫ్‌రూంలో కొచ్చి కూర్చుంది వినోదిని. కొలీగ్ పల్లవి కూడా వచ్చింది అప్పుడే క్లాసునుండి. న్యూస్ పేపర్ చదువుతూ మాట్లాడు కుంటున్నారిద్దరూ.

జిల్లా ఎడిషన్‌లో మూడు కట్నం కేసులు. 'భార్యను పొడిచి చంపిన భర్త!' అనే హెడ్డింగ్‌తో మరో వార్త, 'కట్నం చాలక కోడల్ని తగలబెట్టిన అత్తా మామలు' శీర్షికతో మరో వార్త!

'ఈ గృహహింసకు అంతం లేదా! సమానహక్కులు అనేమాట నేతిబీరకాయలోని నెయ్యి చందమేనా?' ఆ మాటే పల్లవితో అన్నది వినోదిని.

పల్లవి యింగ్లీషు పేపరు ప్రక్కన పెడుతూ అంది. 'మనదేశంలో స్త్రీల మాట సరే ! ఫ్యాసన్లకు ప్రసిద్ధి కెక్కిన పారిస్ నగరంలో కూడ యీ గృహహింస అధికమేనంటూ యీవ్యాసంలో వ్రాశారు చూడు!' అంది 'ఏదో వ్యాసం వ్రాస్తానన్నావు. యీ పాయింట్లు నోట్ చేసుకో.'

వినోదిని ఆ పేపరు అందుకొని చూచింది. 'కోపం వస్తే పారిస్‌లోని కొందరు మగవాళ్ళు తమ ఆడవాళ్ళ ముఖం మీద, కళ్ళ మీద కొడతారట. కొందరు స్త్రీలు ఆ దెబ్బలవల్ల వికలాంగులై భారంగా రోజులు వెళ్ళదీస్తారట.' అంటూ చాలా వివరాలను వుటంకిస్తూ

రాయిటర్ వార్తా సంస్థ ప్రచురించిన విశేషాలతో వివరంగా వుందా వ్యాసం.

పల్లవి అంది 'యీ మధ్య ఎక్కడో పేపర్లోనో చదివాను. 'ఆస్ట్రేలియా రచయిత్రి ఒకావిడ భర్త చేతిలో దెబ్బలుతిని చని పోయిందట.'

ఆంధ్రుల అభిమాన తార సావిత్రి స్మృతిపథంలో మెదిలింది యిద్దరికీ 'ఎందుకిలా ప్రాణాలతో చెలగాటం అవుతోంది? ఎక్కడుంది లోపం?' ఆ రోజంతా అన్యమనస్కంగానే వుంది. వినోదిని బుర్ర వేడెక్కింది.

పదిరోజుల తర్వాత గౌరమ్మకీ, సోముడికీ పెద్దలు సంధి కుదిర్చారు. ఇద్దరూ కలిశారు మళ్ళీ సాయంకాలాల్లో వచ్చి సోముడు బండి మీద గౌరిని తీసుకెళ్తున్నాడు.

'హాయ్ ! హాయ్ ! గౌరీ ! నీ రథం వచ్చింది' అంటూ రాణి ఆట పట్టించింది.

ఒక రోజున రాణి వాళ్ళ అమ్మతో అంది 'నా పుట్టినరోజున మన కాలనీలోని ఫ్రెండ్స్ అందరికీ పార్టీ చేస్తాను' అని, తన పుట్టినరోజు పై ఆదివారం వస్తుంది.

'చాక్లెట్లు పంచితే సరిపోదా అమ్మా!' అని అడిగాడు శ్రీపతి. కాదు 'పార్టీ చేయాల్సిందే' పట్టు పట్టింది రాణి. పార్టీ చేద్దాంలెండి. ఫ్రెండ్స్‌కి మాట యిచ్చినట్టుంది. అందుకే పట్టు బడుతోంది' అంది వినోదిని.

ఆ రోజు రానే వచ్చింది. సాయం కాలం ఆరుగంటలకి పార్టీ.

'కాస్త చేతికి సాయంగావుంటావా గౌరీ! నిన్ను త్వరగా పంపిస్తాలే' అంది వినోదిని గౌరితో. ఒకటి రెండు రకాలు యింట్లోనే చేసింది. మిగిలినవి స్వీట్ మ్యాజిక్‌లో తెచ్చారు. అన్నీ డైనింగ్ టేబుల్‌మీద రెడీ చేసింది వినోదిని. గౌరి ముందుగదులు రెండూ శుభ్రం చేసి, కుర్చీలు బయటవేసి చాపలు, దుప్పట్లు పరిచింది. పిల్లలు పదిహేను యిరవైమంది దాకా వచ్చారు. శ్రీపతి నలుగురైదుగురు స్నేహితులతో బయట కుర్చీల్లో కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నారు. వినోదిని ఫ్రెండ్స్ కూడ నలుగురు వచ్చారు. అంతా సందడిగా వుంది. కేక్ కట్ చేసి అంతా రాణిని విష్ చేశాక విందు ప్రారంభమైంది.

అందరికీ ప్లేట్లలో స్వీట్, హాట్ అన్నీ సర్ది వినోదిని యిస్తూంటే గౌరి అందరికీ అందించింది. అప్పుడే ఎనిమిది అవుతోంది. 'వెళ్తానమ్మా!' అంటోనే వుంది గౌరి – సోముడు రాలేదారోజు ఎందుకనో! పని చేస్తోందన్న మాటే గాని, గౌరి కంగారు పడుతున్నది అర్థమైంది ఏనోదినికి. దూరం వెళ్ళాలి పాపం?

'నేను వెళ్తానమ్మా' అంది గౌరి.

'ఒక్క క్షణం వుండు గౌరీ ! నీకు యివన్నీ పెట్టి యిస్తాను. 'నీవు వెళ్ళి యింట్లో వంట చేయనక్కర్లేకుండా అన్నం, కూరలూ వున్నాయి పట్టికెళ్ళు. కంగారు పడకు' అంటూ అన్నీ సర్ది యిచ్చింది వినోదిని. అసలే సోముడు తిక్క సన్యాసి. 'ఇంద ! యివి తీసుకువెళ్ళిపో ! నేను చూచుకుంటాలే మిగిలిన పనులు.' అని గౌరికి తాను కట్టుకునే చీరల్లోదే ఒక చీర తీసి యిచ్చింది. 'వెళ్ళు గౌరీ ! జాగ్రత్త!' అంది.

గౌరమ్మ బయల్దేరింది. చేతిలో బ్యాగ్ బరువుగా వుంది. అబ్బ ! ఎన్ని రకాలో ! స్వీట్లూ, హాట్లూ ! పండ్లూ ! రెండు ఐస్‌క్రీములు కూడా యిచ్చారు వెళ్ళేసరికి కరిగిపోతాయేమో? – ఇవన్నీ చూసి మావ ఎంత సంబరపడతాడో ! అమ్మగారిచ్చిన ఎర్రగళ్ళసిల్కు చీర కట్టు కుంటే 'ఎంత అందంగా వున్నావే యీ చీరెలో' అంటూ మెచ్చుకుంటాడేమో! అప్పుడు వాడి కళ్ళు ఆనందంతో మెరిసి పోతాయేమో!' ఊహల్లో మునిగి తేలుతూ ముందుకు నడుస్తోంది గౌరమ్మ. బస్‌లో వెళ్ళమని అమ్మగారు చిల్లర కూడా యిచ్చారు. బస్సు ఆగకుండా వెళ్లింది. ఆలోచనతో చకచకా నడుస్తోంది. 'మావ మంచి ఆకలి మీద వుండి వుంటాడు. వెళుతూనే యివన్నీ పెట్టెయ్యాలి. ఆవురావురంటూ తింటాడేమో పాపం! ఎప్పుడో ప్రొద్దున్న పదిగంటలప్పుడు తిన్న అన్నం!' మొగుడిమీద జాలీ, ప్రేమా ముంచుకొచ్చాయి గౌరమ్మకి. గబగబా ముందుకు అడుగులేస్తోంది.

సోముడు గౌరిని కావాలని కోరు కుని, ప్రేమించి పెళ్ళి చేసుకున్నాడు. కట్నం తక్కువని వాళ్ళమ్మ సణిగినా వాడు పట్టించుకోలేదు. ఈ మధ్య తాగుడు వ్యసనంలో పడ్డాడు. తిక్కరేగి నప్పుడల్లా గౌరిని మాటల్తో, దెబ్బల్తో హింసిస్తు న్నాడు. తరచూ కొడుతున్నాడు. భార్యను హింసించి ఆనందం పొందటం ఏమిటో వాడికే సరిగ్గా అవగాహన కాని విషయం!

సోముడు యింటిముందు అసహ నంగా పచార్లు చేస్తున్నాడు. 'ఇంకా యిది రాలేదేమిటి?' అంటూ ఎదురు చూచీ, చూచీ వాడికి తిక్క రేగిపోయింది.

ఆ చిన్న యింటికే నాలుగు పోర్షన్లు ! చివరిది వీళ్ళది. నెలకి మూడు వందలు అద్దె. కరెంటు కాక, రెక్కల కష్టం మీదే యీదాలి ఆ సంసారాన్ని ఇద్దరూ.

వీధిలోకి మెడసారించి చూచాడు గౌరికోసం. ఇంకా రాలేదేం ? ఎక్కడ చచ్చింది? మొగుడు ఎదురు చూస్తాడన్న జ్ఞానం కూడా లేదా?... బండి రామిగాడు తీసుకుపోయాడు అవసరంగా కావాలని. 'ఓ చుక్కేసుకుంటే...' అనుకున్నాడు సోముడు. జేబులు తడుము కున్నాడు. ఖాళీగా తగిలాయి. ఇయ్యాల యాపారం లేదు. అలాగే నడుచుకుంటూ సారా దుకాణానికి పోయాడు. డబ్బుల్లేవు. అక్కడ అప్పు పుట్టదు. వెర్రిముఖం వేసుకుని వెనక్కి వస్తుంటే మల్లేసు పిలిచి 'ఓ చుక్కేసుకుపోరా... డబ్బులు నేనిస్తా' నన్నాడు.

ఇంటికి చేరే సరికి యింకా గౌరి రాలేదు. చాలా ఆకలిగా వుంది. లోపల అక్కసు అంతకంతకు పెరుగుతోంది. 'ఏమైంది గౌరికి? ఇల్లు వాకిలీ పట్ట కుండా పెత్తనాలు చేస్తుంది? ఇవాళ దీని పని పట్టాలి – అప్పుడప్పుడు దెబ్బలు తగుల్తూ వుంటే కాని పెళ్ళాలకు భయం వుండదు మొగుడంటే !' అనుకున్నాడు. కోపం పెరుగుతోంది. 'ఇవ్వాళ దీని అంతం చూస్తాను' అని పదోసారి అనుకున్నాడు. 'అసలు మొగుడనే వాడు యింట్లో ఆకలితో వున్నాడే! వాడికి అన్నం పెట్టాలే !' అన్న ఆలోచనే ఏడిశిందా దీనికి? రానీ! దీని పని చెబుతానివ్వాళ!'.

గుమ్మం దాటి వచ్చి వీధిలో నిలబడి వీధి చివరదాకా దృష్టి సారించి చూశాడు. లావాటి కర్ర ఒకటి వెదికి తెచ్చి గుమ్మం చాటున పెట్టాడు. కోపం అవధులు దాటుతోంది.

వీధి చివర వస్తూ కనబడింది గౌరమ్మ. చేతిలో బరువుగా వున్న సంచీ ఒకటి

మోసుకొస్తోంది. ఎవరో గౌరి ప్రక్కగా వస్తూ, కబుర్లు చెబుతూ నవ్వుతున్నారు. గౌరి కూడా నవ్వుతూ మాట్లాడుతూనే గబగబా ముందుకు వస్తోంది.

గౌరమ్మ గుమ్మంలోకి రాగానే అరిచాడు అసహనంగా. 'ఎవడే వాడు? ఎవర్తో కులుకుతూ కబుర్లు చెబుతూ వస్తున్నావూ? ఎవడే వాడు? చెప్పు!'

గౌరి ఆమాట వింటూనే నిర్ఘాంతపోతూ 'ఎవరయ్యా?' అంది. అంటూనే లోపలికి అడుగు వేసింది.

'ఇప్పటిదాకా మాటలు చెబుతూ, నవ్వుతూ వస్తున్నావు కదే ! ఎవడే వాడు?' హూంకరించాడు సోముడు.

'మన పేటవాడే మావా? రాము లన్నే కదా నన్ను పలకరించింది? ఆలస్యమైందే మమ్మా!' అని. అంతేనయ్యా 'అంటూ' రా! మావా అమ్మగారి పుట్టిన రోజు పార్టీ. అయితే ఆలస్యమయ్యింది. అమ్మగారు అన్నీ ఫలహారాలు, ఐసుక్రీములు యిచ్చారు రా! పెడతాను. తిందువు గాని. అంటూ క్యారేజి విప్పి వడ్డన మొదలెట్టింది.

'రా ! మావా? తిను. బాగా ఆకలేస్తోందా? ఆలస్యమయ్యింది చాలా...' అంటున్న గౌరి తలమీద ఠపీమని పడింది సోముడు చేతిలోని కర్ర.

'మావా?' అంటూ ఆర్తిగా దబేల్మని క్రింద ఒరిగిపోయింది గౌరమ్మ. చేతిలో వున్న తినుబండారాలన్నీ నేలమీద పడి చిందర వందరయ్యాయి.

ఈలోగా మరి రెండుదెబ్బలు పడ్డాయి. అలా కొడ్తూనే వున్నాడు పూనకం వచ్చిన వాడిలా.

గౌరి ఆక్రందన విని యిరుగు పొరుగులు చుట్టూ మూగిపోయారు.

'ఎంతపని చేశావురా సోమా?'అంటూ ఎదురింటి రామయ్య తాత వచ్చి చూచాడు.గౌరి తలంతా రక్తం! అందరూ కలిసి గౌరిని దగ్గర్లో వున్న ఆసుపత్రికి తీసికెళ్ళారు. బాగా దెబ్బలు తగిలి, తల చిట్లి చావుబ్రతుకుల్లో వుంది గౌరమ్మ. అప్పుడే ఏం చెప్పలేమన్నారు డాక్టర్లు. గాయాలు శుభ్రం చేసి కట్లు కట్టి యింజక్షన్లు చేశారు. అబ్‌జర్వేషన్‌లో వుంచారు.

సోముడి మత్తు దిగిపోయింది. జరిగిన ఘోరం కళ్ళముందు భయంకరంగా కనిపిస్తోంది - 'మావా! ఫలహారాలు తిను!' అని గౌరి అంటున్నట్లే వుంది. చుట్టూ చేరిన వాళ్ళంతా తిడుతున్నారు వాడిని. 'నువ్వసలు మనిషివేనా?' అని. గౌరిని పొగుడుతున్నారు. 'మంచిపిల్ల! అది కాబట్టి వీడి ఆగడాలన్ని భరించింది' - అంటూ.

ఎదురుగా గౌరమ్మ వడ్డించిన ఫలహారాలన్నీ రక్తసిక్తమై చెల్లా చెదురై కనిపిస్తున్నాయి.వాడు ఒక్కసారిగా ఏడుపు మొదలెట్టాడు. తల నేలకేసి కొట్టుకుంటూ క్రింద పడిపోయాడు. వాడి సంగతి ఎవరూ పట్టించుకోలేదు. అంతా గౌరి గురించే మాట్లాడుకుంటున్నారు.

మర్నాడు వినోదినికి యీవిషయమంతా తెలిసి వ్యాకులపడింది. స్కూల్లో బ్రేక్‌టైంలో పల్లవిని తోడు తీసుకుని హాస్పిటల్‌కి వెళ్ళింది. గౌరిని ఆ స్థితిలో చూస్తుంటే ఆమెకి కళ్ళనీరు తిరిగింది. మగవాడి అహంకారానికి, దౌష్ట్యానికి ఆడది యిలా బలి అయిపోవలసిందేనా? ఈ పరిస్థితికి కారణం ఏమిటి? ఆమె అజ్ఞానమా? అతి మంచితనమా? అసమర్థతా? క్షమాహృదయమా? ఏదికారణం?

కరుడు కట్టిన క్రూరత్వంలాంటి మనోహర్‌లు దర్శనమిస్తున్న యీ ఆటవిక సమాజంలో ఆడదానికి ఆలంబన ఏది? రక్షణ ఎక్కడ? కట్టుకున్న భర్తే అనుమాన పిశాచి ఆవహించి తల పగలగొడితే యిక భార్య గతి ఏమిటి?

వినోదిని తడి అయిన కళ్ళను తుడుచుకుంటూ డాక్టరుతో మాట్లాడింది. పల్లవితో కలిసి బయటికి వచ్చింది. ఇద్దరి హృదయాలు భారమైనాయి.

ఒక్కక్షణం అలాగే నిలబడిపోయారిద్దరూ.

'ఇప్పుడో. యింకాస్సేపటికో గౌరమ్మ కళ్ళు విప్పి చూడొచ్చు. భర్త వచ్చి కాళ్ళు పట్టుకుంటే భూదేవతంత ఓర్పుతో 'ఏడవొద్దు మావా? బ్రతికానుగా?' అంటూ భర్తనే ఓదార్చవచ్చు.

లేకపోతే 'మావా? నువ్వు ఫలహారం తినలేదా? ఏం? అంటూ తాను దెబ్బ తినక ముందున్న మానసిక స్థితిలోనే వుండి ప్రేమగా మాట్లాడినా ఆశ్చర్య పోనక్కరలేదు.

ఒకవేళ బ్రతికితే క్రొత్తగా వచ్చిన గృహహింస చట్టం- 2005 క్రింద సోముడికి శిక్ష పడటానికి గౌరమ్మ ప్రయత్నిస్తుందా? అసలు సహకరిస్తుందా? ఏమో?

ఈ క్షమాగుణం స్త్రీ అసమర్థతకు సూచనా? దైవీభావానికి సంకేతమా? దైవత్వానికి గురుతా? ఇలా చెప్పుకుంటూ ఆడవాళ్ళు తమని తామే మోసం చేసుకుంటున్నారా? ఒక చెంపమీద కొడితే మరో చెంప చూపించమన్నారు గాంధీజీ. అలా చేస్తే అవతలివాళ్ళకి జ్ఞానం వుంటే ఒక్కక్షణం ఆలోచిస్తారు. లేకపోతే మరో నాలుగు దెబ్బలు కొట్టి పోతారేమో !

ఏమో ! ఈ రోజులలాగే వున్నట్లు తోస్తోంది.

ఆడవాళ్ళూ ! బహుపరాక్ !

బుర్రనిండా ఆలోచనలతో ముందుకు నడుస్తోంది వినోదిని, పల్లవితో కలిసి. బయట చెట్టుక్రింద కూర్చుని మోకాళ్ళమీద తలపెట్టుకొని ఏడుస్తూ కనబడ్డాడు సోముడు. వాడి ప్రక్క ఎవరో ఒకళ్ళిద్దరున్నారు.

'ఇప్పుడేడిస్తే ఏం లాభం? ఆ జ్ఞానం భార్యను హింసించే ముందు వుండాలి' కసిగా మనసులోనే అనుకుంది వినోదిని.

హాస్యచినుకులు శీర్షికలో ప్రచురణకు ఆరోగ్యమైన హాస్యాన్ని పండించే జోకులకు ఆహ్వానం